# ఓట్లు మావే.. గెలుపు మనదే..!

### చేవెళ్ల ఎన్నికలో బీసీల నినాదం ఇదేనంటున్న బీసీ సంఘాలు
### వెనుకబడిన వర్గంగా ముద్రను చెరిపేసుకుందామని పిలుపునిస్తున్న నేతలు

బీసీలు చైతన్యం చాటే సమయం ఆసన్నమైందని బీసీ సంఘాలు పేర్కొంటున్నాయి. ఓట్లు మావే.. గెలుపు మనదే.. నినాదంతో చేవెళ్ల లోక్‌సభ ఎన్నికల్లో ముందుకు సాగుదామని నేతలు పిలుపునిస్తున్నారు. వెనుకబడిన వర్గంగా ముద్ర వేసుకుని రాజకీయంగా వెనుకబడిపోవద్దని సూచిస్తున్నారు. రాజ్యాధికారం ఉంటేనే సబ్బండ వర్గాల ఆశలు, ఆశయాలు నెరవేరుతాయని వారు వివరిస్తున్నారు. కాంగ్రెస్ పాలనలో బీసీలకు ఎదురైన కష్టాలు, నష్టాలను కండ్లారా జూశామని.. బీఆర్ఎస్ పార్టీకి మద్దతుగా నిలబడాల్సిన అవసరం ఉందని పేర్కొంటున్నారు. కాసాని జ్ఞానేశ్వర్‌ను పార్టీలకతీతంగా ఓట్లు వేసి గెలిపించుకుందామని చెబుతున్నారు. బీసీల శక్తి, చైతన్యం అంటే ఎట్లుంటదో రుజువు చేసేందుకు 'కాసాని' రూపంలో వచ్చిన అవకాశాన్ని బీసీలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నారు.

**- రంగారెడ్డి, మే 2(నమస్తే తెలంగాణ)**

### బీసీలను ఏకం చేసిన నాయకుడు కాసాని

రాష్ట్రంలో 96 కులాలను ఏకతాటిపైకి తీసుకువచ్చి వారి సమస్యలపై పోరాటం చేసిన ఘనత కాసాని జ్ఞానేశ్వర్‌కు దక్కుతుంది. అలాంటి నాయకుడిని గుర్తించిన కేసీఆర్ ఎంపీ అభ్యర్థిగా అవకాశం కల్పించడం గొప్ప పరిణామం. బీసీల సమస్యలు పరిష్కారం కావాలంటే కాసాని ఎంపీగా గెలవాల్సిందే. బీసీ అభ్యర్థికి మద్దతుగా నిలుస్తాం.

*– ప్రమోద్, బిల్‌కల్, మర్పల్లి*

### బీసీలపై అభిమానాన్ని చాటుకున్న కేసీఆర్

బడుగు బలహీన వర్గాలను అణగదొక్కేందుకు కాంగ్రెస్ చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాల్సిన అవసరం ఉన్నది. బీసీల గళం వినిపించాల్సిన సమయం వచ్చింది. ఎన్నికల్లో వెనుకబడిన వర్గాల అభ్యర్థులకు అండగా ఉండాల్సిన అవసరం ఎంతో ఉన్నది. కేసీఆర్ బీసీ వర్గానికి చెందిన కాసానికి బీఆర్ఎస్ టికెట్ ఇచ్చి ఆ వర్గాలపై తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు.

*– అంజయ్యగౌడ్, రావులపల్లి, మర్పల్లి*

### కాసానిని భారీ మెజార్టీతో గెలిపించుకుందాం

బీఆర్ఎస్ అభ్యర్థి, బీసీ నేత కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందాం. జనాభాలో అత్యధికంగా ఉన్న బీసీలకు ఎంపీ ఎన్నికల్లో కేసీఆర్ 50 శాతం సీట్లు కేటాయించడం సంతోషకరం. కాంగ్రెస్, బీజేపీలు బీసీలను చిన్నచూపు చూస్తున్నాయి. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాపై మంచి అనుభవం ఉన్న కాసానిని చేవెళ్ల ఎంపీగా గెలిపిస్తే ఈ ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుంది.

*– నక్క శ్రీనివాస్‌గౌడ్, బీసీనేత, షాబాద్*

### బీసీల సత్తా ఏంటో చూపెట్టాలి

చేవెళ్ల గడ్డపై బీసీల సత్తా ఏంటో చూపెట్టాలి. గత 40 ఏండ్లుగా బీసీల సమస్యలపై పోరాటం చేస్తూ, 96 కులాలను ఏకతాటిపైకి తీసుకువచ్చిన ఘనత కాసాని జ్ఞానేశ్వర్‌కే దక్కుతుంది. అలాంటి నాయకుడిని చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా ప్రకటించిన కేసీఆర్‌కు ధన్యవాదాలు. చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో 50 శాతం మంది బీసీ ఓటర్లే ఉన్నారు.

*– గాదం సత్తయ్య, బీసీ నాయకుడు, షాబాద్*

### కాసానికే మా ఓటు

బడుగు వర్గాల నేత, మాజీ సీఎం బలపర్చిన కాసాని జ్ఞానేశ్వర్ గారికే మా ఓటు. ఈ ప్రాంత ప్రజల బాగోగులు తెలిసిన నేత, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గెలవడం ఖాయం. గతంలో ఈ పార్టీపై గెలిచిన నేత మరో పార్టీకి వెళ్లడం దురదృష్టకరం. ఆయన రాజకీయానికి నూకలు చెల్లినట్టే.. మాజీ సీఎం కేసీఆర్‌కు ఉన్న పట్టుదల మన రాష్ట్ర అభివృద్ధిలో ఎవ్వరికీ లేదు.

*– రంగారెడ్డి, ప్రేమావతిపేట, రాజేంద్రనగర్ నియోజకవర్గం*

### మళ్లీ బీఆర్ఎస్ రావాలి

తెలంగాణ బాధలు తీరాలంటే మళ్లీ బీఆర్ఎస్ రావాలి. ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులే గెలుస్తారు. కాంగ్రెస్ ఇచ్చిన ఏ హామీలూ సక్రమంగా అమలులో లేవు, ప్రస్తుతం అంతా గడ్డు కాలం వచ్చేసింది. సీఎం రేవంత్‌రెడ్డికి పాలించే సత్తా లేదు, ఓట్ల కోసం ఆయన ఊర్లలో మాయమాటలు చెబుతున్నారు. అయినా ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరు.

*– దస్తగిరి, గుత్తేదార్, శాస్త్రీపురం, రాజేంద్రనగర్ నియోజకవర్గం*

### బీసీలు ఏకతాటిపైకి వచ్చి.. కాసానిని గెలిపించుకుందాం

ఈ ఎలక్షన్‌లో బీఆర్ఎస్ బలపరచిన బీసీల ముద్దు బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌కు ఓటు వేసి భారీ మెజార్టీ అందించి బీసీల సత్తా చాటుతాం. బీసీలు ఏకం కావాల్సిన సమయం వచ్చింది. బీసీ అభ్యర్థిని గెలిపించుకుంటేనే బీసీలకు న్యాయం జరుగుతుంది. బీసీలు ఏకమై అగ్రవర్ణాల రాజకీయ నాయకులను గతంలో గెలిపించుకుంటే వారి వల్ల బీసీలకు ఎలాంటి లాభం జరుగలేదు.

*– మల్లేశం, మాజీ సర్పంచ్, హాజీపూర్, యాలాల మండలం*

### బీసీల ఐక్యత చూపించాల్సిన సమయం ఆసన్నమైంది

తెలంగాణవ్యాప్తంగా 6 సీట్లలో బీసీలకు బీఆర్ఎస్ అవకాశం కల్పించింది. పార్టీలకతీతంగా బీసీలందరూ ఏకమై చేవెళ్లలో గెలుపు బావుటా ఎగురవేసి కాసాని జ్ఞానేశ్వర్‌ను పార్లమెంటుకు పంపుదాం. కాసానిని గెలిపించుకుంటేనే బీసీల్లోని అన్ని కులాలకు సముచిత న్యాయం జరుగుతుంది. బీసీల సత్తా చూపిస్తాం. చేవెళ్ల గడ్డపై బీసీల ఐక్యత చాటుతాం.

*– తిరుపతి ముదిరాజ్, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు, యాలాల మండలం*

### ఎంపీ ఎన్నికల్లో కాసానికి పట్టం

బీఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న కాసాని జ్ఞానేశ్వర్‌కు పట్టం కడుతాం. మాజీ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందాయి. ప్రస్తుత ప్రభుత్వం రైతులకు కనీసం రైతు బంధును కూడా వేయలేకపోతున్నది. రైతులకు అన్ని విధాలుగా లాభం చేకూర్చే బీఆర్ఎస్ పార్టీకే మా మద్దతు ఉంటుంది. కాసానిని ఎంపీగా గెలిపించుకుంటాం.

*– బుచ్చయ్య, జేపీసీ కో కన్వీనర్, కులకచర్ల మండలం*

### బీఆర్ఎస్‌తోనే దళితులకు న్యాయం

బీఆర్ఎస్‌తోనే దళితులకు న్యాయం జరుగుతుంది. దళితులకు అన్ని విధాలుగా లాభం చేకూర్చేందుకు గత ప్రభుత్వం రైతు బంధు, దళిత బంధు వంటి మంచి పథకాలను ప్రవేశపెట్టింది. కాని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత రైతు బంధు, దళిత బంధు రెండు కూడా బందు అయ్యాయి. ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరపున పోటీచేస్తున్న కాసాని జ్ఞానేశ్వర్‌కు పట్టం కడుతాం.

*– వెంకటయ్య, దళిత యువశక్తి యువజన సంఘం మాజీ అధక్షుడు, కులకచర్ల*

### బీసీలు ఓట్లు కాసే చెట్లు కాకూడదు

బీసీలు ఓట్లు కాసే చెట్లు కాకూడదు. మన ఓట్లు మనమే వేసుకుందాం. చేవెళ్ల బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను గెలిపించుకుందాం. బీసీ ఉద్యమ నేతకు బాసటగా నిలబడుదాం. బడుగు బలహీన వర్గాలను ఏకం చేద్దాం. పార్లమెంట్‌లో బడుగుల గళం వినిపించాలంటే కాసానిని గెలిపించుకుందాం. బీసీలకు అవకాశాలు రావడం అరుదు.

*– జమాల్పూర్, ఆరె కటిక సంఘం రాష్ట్ర సలహాదారు*

### కాసాని గెలుపునకు కృషి చేద్దాం

చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో ఉన్న ప్రతి బీసీ ఇంటి గడపను తడుదాం. ఓటర్‌కు దండం పెట్టి బీసీకి ఓట్లు వేద్దామని కంకణబద్ధులమై పనిచేద్దాం. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుందాం. కాంగ్రెస్, బీజేపీలు బీసీలను విస్మరించారు. వారికి బుద్ధి చెప్పాలంటే కాసానిని గెలిపించుకోవడం ముఖ్యం. అందరం ఒక్కటై చేవెళ్ల పార్లమెంట్ నుంచి బీసీ రాజ్యాధికార బావుటా ఎగురవేద్దాం.

*– జహంగీర్‌జీ, ఆరె కటిక సంఘం ఉపాధ్యక్షుడు*

### బీసీల గొంతుక పార్లమెంట్‌లో వినిపిద్దాం

బీసీల పక్షాన పోరాడే నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించి, పార్లమెంట్‌లో బీసీల గొంతుకను వినిపిద్దాం. స్వార్థ రాజకీయాలతో తమ ప్రయోజనాలను చూసుకునే కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులకు బుద్ధి చెప్పేలా అన్ని వర్గాల ప్రజలు ఏకమై బీఆర్ఎస్‌ను గెలిపించాలి. కాసాని గెలుపుతో బీసీల ప్రాధాన్యత పెరుగుతుంది.

*– ఉప్పటూరి మధుకుమార్, చందానగర్*

### కాసాని గెలుపు ఖాయం

బూటకపు హామీలతో గెలిచిన కాంగ్రెస్‌ను ఖతం పట్టించేందుకు అన్ని వర్గాల ప్రజలు ఒక్కటవ్వాలి. బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థుల గెలుపు ఖాయం. బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం ఏండ్లుగా పోరాడుతున్న కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపిద్దాం. కేసీఆర్‌కు కానుకగా అందిద్దాం.

*– కోటా సతీష్, చందానగర్*

హఫీజ్‌పేట్ డివిజన్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి కాసానిని గెలిపించాలని కోరుతూ కరపత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

# గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుదాం..

### ఎన్నికల ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పిలుపు

మాదాపూర్, మే 2: పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు . పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు మద్దతుగా గురువారం హఫీజ్‌పేట్ డివిజన్ సాయినగర్, యూత్ కాలనీలతో పాటు పలు కాలనీల్లో నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... పార్టీ అభ్యర్థి కాసానిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి చేవెళ్ల పార్లమెంట్ స్థానంలో బీఆర్ఎస్ గెలుస్తూ వస్తుందని, ముచ్చటగా మూడోసారి హ్యాట్రిక్ దిశగా ఎంపీ అభ్యర్థిని గెలిపించుకోవాలన్నారు. అభ్యర్థిని గెలిపించి కేసీఆర్‌కు కానుకగా అందిద్దామని, ఇందుకోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. ఇప్పుడు కేసీఆర్ పాలనను ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ అమలు చేస్తామన్న ఆరు గ్యారెంటీల్లో ఏ ఒక్కటిని పూర్తి స్థాయిలో అమలు చేయకపోవడం సిగ్గుచేటన్నారు. ప్రజలను మోసం చేసే కాంగ్రెస్‌కు ఓటు వేయవద్దని, నిత్యం ప్రజల గురించి ఆలోచించే బీఆర్ఎస్‌కి ఓటు వేసి గెలిపించాలన్నారు. అనంతరం ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి వివరిస్తూ.. పార్టీ కరపత్రాలను పంచారు.

# లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందాం..

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్,30వ డివిజన్‌లో బీఆర్ఎస్ శ్రేణుల ఇంటింటి ప్రచారం..

గాజులరామారం డివిజన్,చంద్రగిరినగర్‌లో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

దుండిగల్, మే 2 : ప్రజా శ్రేయస్సు కోసం నిరంతరం పనిచేసే నాయకుడు రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందామని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, నిజాంపేట్ కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు వాకలపూడి రంగరాయప్రసాద్ పిలుపునిచ్చారు. మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నిజాంపేట్ 30వ డివిజన్‌లో కార్యకర్తలు, నేతలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించి పార్టీ అభ్యర్థి రాగిడిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో రాగిడిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జ్యోతి నర్సింహారెడ్డి, సుజాత, బాలాజీనాయక్, కో-ఆప్షన్ సభ్యులు సయ్య ద్ సలీం, సీనియర్ నాయకులు చంద్రగిరి సతీష్, సంద్ర వెంకటేశ్, నిజాంపేట్ కార్పొరేషన్ బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు అర్పిత ప్రకాశ్, నాయకులు జలగం చంద్రయ్య, సాం బశివారెడ్డి, దశరథ్, దూసకంటి వెంకటేశ్, డివిజన్ అధ్యక్షుడు స్టాలిన్‌రెడ్డి, భిక్షపతి, ము త్యాలు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు శిల్ప, కృష్ణమంజరి, మహిళా నాయకులు రమణి, కల్పనా, రోజ, రాణి, యువనాయకులు ప్రవీ ణ్, సందీప్, ఉమా శంకర్, మోహబూబ్, శివతో పాటు స్థానికులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

*గాజులరామారం డివిజన్‌లో...*

గాజులరామారం డివిజన్ పరిధిలోని చంద్రగిరినగర్‌లో గురువారం బీఆర్ఎస్ నేతలు, నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు ఆవశ్యకతను వివరించారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనకు, నాలుగునెలల కాంగ్రెస్ కష్టాలను ప్రజలకు వివరిస్తూ మల్కాజిగిరి అభ్యర్థి రాగిడిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షుడు విజయరాంరెడ్డి, వైస్‌ప్రెసిడెంట్ ఇబ్రహీం ఖాన్, సీనియర్ నాయకులు కస్తూరిబాల్ రాజు, కమలాకర్‌తో పాటు చంద్రగిరినగర్ బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

## విజేతలకు అభినందన..

దుండిగల్, మే 2: దుండిగల్‌లోని మర్రిలక్ష్మణ్‌రెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ప్రాంగణంలోని భాస్కర్‌బాబు ఎంఎల్ఆర్ఐటీ బ్యాడ్మింటన్ అకాడమికి చెందిన క్రీడాకారులు ప్రణయ్‌శెట్టిగార్,అలీషానాయక్‌లు ఇటీవల కర్ణాటక రాష్ట్ర రాజధాని బెంగుళూర్‌లో జరిగిన ఆల్‌ఇండియా జూనియర్ ర్యాంకింగ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో ప్రతిభకనబరిచారు. ప్రణయ్‌శెట్టిగార్ బీఎస్‌యూ19 గోల్డ్, అలీషానాయక్ జీఎస్‌యూ 19 గోల్డ్ ను కైవసం చేసుకుని విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా గురువారం ఎంఎల్ఆర్ఐటీ కళాశాల ప్రాంగణంలోని బ్యాడ్మింటన్ అకాడమివద్ద వా రిని కళాశాల చైర్మన్ మర్రిలక్ష్మణ్‌రెడ్డి, ఎంఎల్ఆర్ఐటీ బ్యాడ్మింటన్ అకాడమి చీఫ్ కోచ్ భాస్కర్ బాబు, ఎమ్మె ల్యే, ఎంఎల్ఆర్ఐటీ ఫౌండర్ సెక్రెటరీ మర్రిరాజశేఖర్‌రెడ్డి అభినందించారు.

## రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోరుతూ ప్రచారం..

మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరుతూ గురువారం చింతల్ డివిజన్, ఎస్ఎల్‌బీ నగర్‌లో కార్పొరేటర్ రషీదా మహ్మద్ రఫీ, కార్యకర్తలతో కలిసి నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

*– కుత్బుల్లాపూర్*



పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి అభివృద్ధిని కొనసాగించాలని కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ అన్నారు. గురువారం కూకట్‌పల్లి డివిజన్‌లోని వెంకట్రావ్‌నగర్, శేషాద్రినగర్, శ్రీకృష్ణానగర్ కాలనీల్లో కార్పొరేటర్ ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మరింత అభివృద్ధి కోసం ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సంతోష్, ప్రభాకర్, అభిలాష్, బీఆర్ఎస్ నేతలు ఉన్నారు.

*– కేపీహెచ్‌బీ కాలనీ*

## కాంగ్రెస్, బీజేపీలకు గుణపాఠం చెప్పాలి



మియాపూర్ , మే 2 : ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ , జనరంజక పాలనలో బీజేపీలు విఫలమయ్యాయని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన ఆ ప్రభుత్వాలకు పార్లమెంట్ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని అన్నారు. చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలని కోరుతూ గురువారం ఆల్విన్ కాలనీ డివిజన్ లో కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్‌రావు, పార్టీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..ఏండ్ల తరబడి అభివృద్ధికి నోచుకోని తెలంగాణను ,నగరాన్ని విశేష ప్రగతి వైపు నడిపించిన ఘనత తొలి సీఎం కేసీఆర్‌దేనని అన్నారు. మళ్లీ అభివృద్ధికోసం పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి కాసానిని గెలిపించాలని ఎమ్మెల్యే గాంధీ పిలుపునిచ్చారు.

## కాసాని గెలుపుకోసం ఇంటింటి ప్రచారం..

చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కాసానికి మద్దతుగా హైదర్‌నగర్ డివిజన్‌లోని హెచ్ఎంటీ హిల్స్‌లో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కాసాని శ్వేత సుధాకర్ , మాజీ ఎంపీపీ వెంకటేశ్ ముదిరాజ్ , నిజాంపేట 19వ వార్డు కార్పొరేటర్ కాసాని సుధాకర్, పార్టీ శ్రేణులతో కలిసి కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్‌రావు గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి కాసానిని అధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కార్పొరేటర్ పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో డివిజన్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

*– మియాపూర్*

# ప్రగతికి పట్టం కట్టండి... బీఆర్ఎస్‌ను ఆదరించండి

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



వసంతనగర్ కాలనీ పార్కులో వాకర్స్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణారావు

కేపీహెచ్‌బీ కాలనీ, మే 2 : కూకట్‌పల్లి నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా అభివృద్ధి చేశానని.. చేసిన పనులను చూసి ప్రగతికి పట్టం కట్టాల ని...పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేయాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరారు. గురువారం కేపీహెచ్‌బీ కాలనీ డివిజన్‌లోని వసంతనగర్ కాలనీ పార్కులో వాకర్స్‌ను కలిసి ఆయన ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్‌ల కృషి ఫలితంగా హైదరాబాద్ నగరం విశ్వనగరంగా అభివృద్ధి సాధించిందన్నారు. నగరంలో శాంతిభద్రతలు బాగుండటం వల్లే జాతీయ, అంతర్జాతీయ సంస్థలు పెట్టుబడులు పెట్టాయని... తద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరిగాయన్నారు. ప్రజలంతా కలిసిమెలిసి జీవిస్తున్నారని ప్రాంతాలు, మతాల మధ్య కొట్లాటలు లేవన్నారు. సుపరిపాలన అందించిన బీఆర్ఎస్ పార్టీని పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ సహకారం వల్ల కూకట్‌పల్లి నియోజకవర్గంలో కాలనీలు, బస్తీల్లో దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించానని....చేసిన పనులు కండ్లముందే కనబడుతున్నాయన్నారు. ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు, తాగునీటి కష్టాలు తీర్చేందుకు రిజర్వాయర్లను నిర్మించామన్నారు. అంతరాయం లేని విద్యుత్ సరఫరాతో జనరేటర్లు, ఇన్వర్టర్ల అవసరం లేకుండా పోయిందన్నారు. కాంగ్రెస్ పాలన రాగానే కరెంట్ కష్టాలు వచ్చాయని, తాగునీటి కోసం మహిళలు రోడ్డెక్కాల్సిన పరిస్థితులు వచ్చాయని తెలిపారు. ఎన్నికలప్పుడు కనిపించే కాంగ్రెస్, బీజేపీ నేతలు ఏదో హడావిడి చేస్తాయని...మాయ మాటలతో మోసం చేస్తారన్నారు. విజ్ఞత కలిగిన ప్రజలు ఆలోచించి ఓటేయాలని కోరారు. ఈ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు, డివిజన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, నాగేశ్వర్‌రావు, శ్యామలరాజు తదితరులున్నారు.

## మహిళలతో అసభ్యప్రవర్తన.. యువకుడికి దేహశుద్ధి

పోలీసుల అదుపులో నిందితుడు (వృత్తంలో)

జగద్గిరిగుట్ట, మే 2: మహిళలతో అసభ్యకరంగా ప్రవర్తించిన యువకుడిని స్థానికులు పట్టుకుని దేహశుద్ధి చే శారు. గాజులరామారం డివిజన్, ఉషోదయ కాలనీ పార్కులో గురువారం వాకింగ్ చేస్తున్న మహిళలవద్దకు గుర్తుతెలియని యువకుడు వచ్చి అసభ్యకరంగా ప్రవర్తించాడు. ఆందోళనతో మహిళలు కేకలు వేయగాఅక్కడినుంచి పారిపోయేందుకు ప్రయత్నించాడు. దీంతో అప్రమత్తమైన స్థానికులు అతడిని పట్టుకున్నారు. టెలిఫోన్ స్తంభానికి కట్టేసి దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు.

## కార్మికుడికి నష్టపరిహారం అందజేత

కుత్బుల్లాపూర్, మే 2 : జీడిమెట్ల పారిశ్రామికవాడలోని కంపెనీలో పని చేస్తున్న సుబ్రహ్మణ్యం అనే కార్మికుడిని సంస్థ యాజమాన్యం అకారణంగా.. కార్మిక నిబంధనలకు వ్యతిరేకంగా విధుల్లో నుంచి తొలగించారు. దీనిపై బాధిత కార్మికుడు కార్మికనేత ముద్దపురం మదన్‌గౌడ్‌ను ఆశ్రయించగా బాధిత కార్మికుడికి అండగా నిలిచి సంబంధిత సంస్థ యాజమాన్యంతో చర్చించి కార్మికుడికి మొత్తం రూ.1.10 లక్షల చెక్కును అందజేశారు.

## నేటి నుంచి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

వివరాలు తెలుసుకుంటున్న ఏఆర్‌వో, జడ్సీ స్నేహ శబరీష్

మియాపూర్ , మే 2 : పార్లమెంటు ఎన్నికల విధుల్లో పాల్గొనే వివిధ స్థాయిల ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌కు ఇక్కడి శేరిలింగంపల్లి ఏఆర్‌వో కార్యాలయంలో ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ నెల 3 నుంచి 8 వరకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కొనసాగనున్నది. నియోజకవర్గ వ్యాప్తంగా 2096 మంది ఉద్యోగులు, పోలీసులు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను వినియోగించుకోనున్నారు. కాగా ..ఇక్కడి జోనల్ కార్యాలయ ఆవరణలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ నిర్వహ ణకు సంబంధించిన ఏర్పాట్లతో పాటు, బ్యాలెట్ పత్రాలను భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్‌లను ఏఆర్‌వో, జడ్సీ స్నేహ శబరీష్ పరిశీలించారు . పోస్టల్ బ్యాలెట్‌తో పాటు హోం ఓటింగ్ బ్యాలెట్ పత్రాలను సైతం స్ట్రాంగ్ రూమ్‌లోనే భద్ర పరుస్తామని ఏఆర్‌వో తెలిపారు.

## ముగిసిన రెండు రోజుల శిక్షణ

మియాపూర్ , మే 2 : ఈ నెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పోలింగ్ విధు